---

ఓహో బస్తీ దొరసాని బాగా ముస్తాబయ్యింది అందచందాల వన్నెలాడి ఎంతో బాగుంది... ॥ 2 ॥

ఓహో బస్తీ దొరసాని...

ముచ్చటైన కురులను దువ్వీ పూలదండ ముడిచింది పూలదండతో పాటె మూతి కూడ ముడిచింది..

హాయ్ ముచ్చటైన కురులను దువ్వీ పూలదండ ముడిచింది పూలదండతో పాటె మూతి కూడ ముడిచింది..

హాయ్ ఆపై కోపం వచ్చింది వచ్చిన కోపం హెచ్చింది అందచందాల వన్నెలాడి ఐనా బాగుంది...

ఓహో బస్తీ దొరసాని బాగా ముస్తాబయ్యింది అందచందాల వన్నెలాడి ఎంతో బాగుంది..

ఓహో బస్తీ దొరసాని...

కొత్త పెళ్ళికూతురు మదిలో కొసరి సిగ్గు వేసింది, మత్తు మత్తు కన్నులతోను మనసు తీర చూసింది...

హాయ్ కొత్త పెళ్ళికూతురు మదిలో కొసరి సిగ్గు వేసింది, మత్తు మత్తు కన్నులతోను మనసు తీర చూసింది...

హాయ్ ఆమెకు సరదా వేసింది జరిగి దగ్గరకొచ్చిందీ అందచందాల వన్నెలాడి కోపం పోయింది...

ఓహో బస్తీ దొరసాని బాగా ముస్తాబయ్యింది అందచందాల వన్నెలాడి ఎంతో బాగుంది

ఓహో బస్తీ దొరసాని.....

పడుచు వాళ్ళ పాటల తోనే పల్లెసీమ పండింది, పల్లెసీమలో హాయి వెల్లివిరిసి నిండింది...

హాయ్ పడుచు వాళ్ళ పాటల తోనే పల్లెసీమ పండింది పల్లెసీమలో హాయి వెల్లివిరిసి నిండింది..

హాయ్ చివరకు చిలిపిగ నవ్విందీ చేయి చేయి కలిపిందీ అందచందాల వన్నెలాడి ఆడీ పాడిందీ..

ఓహో బస్తీ దొరసాని బాగా ముస్తాబయ్యింది అందచందాల వన్నెలాడి ఎంతో బాగుంది...

ఓహో బస్తీ దొరసాని..... ఓహో బస్తీ దొరసాని..... ఓహో బస్తీ దొరసాని.....

www.telugulyrics.org